# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

సోమవారం | 30 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 7


### విశాఖలో

# గ'మ్మత్తు' చాక్లెట్లు





**టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డ గంజాయి చాక్లెట్లు**

**133 గంజాయి చాక్లెట్లు (660గ్రాములు) స్వాదీనం**

**నిందితుడుపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు**

విశాఖ క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 29 మనం న్యూస్: విశాఖపట్నం మాదకద్రవ్యాల విషయంలో మరో అడుగు ముందుకేసింది. చాక్లెట్ల రూపంలో గంజాయిని పాన్ షాపుల్లో అమ్మకానికి పెట్టేశారు. పొరపాటున చిన్న పిల్లల చేతికి వెళితే ప్రభావం ఎంతవరకు దారితీస్తుందో చెప్పలేని పరిస్థితి.
ఇటీవల విశాఖ నగర కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి ప్రత్యేక దృష్టి సారించి స్టేషన్ల వారీగా చర్యలు చేపట్టారు. స్టేషన్ల వారీగా అధికారులకు ప్రత్యేక ఆదేశాలను ఇచ్చారు. దీన్లో భాగంగాసిటీ టాస్క్ ఫోర్స్ అధికార్లకు వచ్చిన సమాచారం మేరకు 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో గల క్రాంతి థియేటర్ ఎదురుగా వున్న పాన్ షాప్ లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పాన్ షాప్ నుంచి 133 గంజాయి చాక్లెట్లు (660గ్రాములు) స్వాదీనం చేసుకున్నారు. నిందితుడు మనోజ్ కుమార్ చౌదరి ని అరెస్టు చేసి అతనిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సోదాల్లో పాల్గొని 133 గంజాయి చాక్లెట్లు (660గ్రాములు) స్వాదీనం చేసుకొన్న టాస్క్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ భరత్, 2టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్, సిబ్బందిని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ప్రత్యేకంగా అభినందించారు.

### సాగర తీరంలో

# స్వచ్ఛతా హీ సేవా

## జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ




మధురవాడ సెప్టెంబరు 30మనం న్యూస్ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల సాగర తీర ప్రాంతాలలో స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ,ఐ ఎన్ ఎస్ విశ్వకర్మ, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థుల భాగస్వామ్యంతో సంయుక్తంగా ఆదివారం నిర్వహించామని జీవీఎంసి అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి ..మిగతా 2లో

# సమస్యల వలయంలో

# బక్కన్నపాలెం విభిన్న ప్రతిభావంతుల ఐటీఐ


**సమస్యల వలయంలో బక్కన్నపాలెం విభిన్న ప్రతిభావంతుల ఐటీఐ**

**రుచిపచి లేని ఆహారం, అపరిశుభ్రతతో టాయిలెట్లు**

**దోమల నడుమ దివ్యాంగ విద్యార్థుల చదువులు**

**నిద్రావస్థలో ప్రిన్సిపాల్ కమ్ వార్డెన్**

**ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలంటున్న తల్లిదండ్రులు**








మధురవాడ సెప్టెంబరు 30 మనం న్యూస్: మధురవాడ సమీపంలోని బక్కన్నపాలెంలోని ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతులు వయో వృద్ధుల శిక్షణా సంస్థ(టీసీపీ) సమస్యల వలయంలో చదువులు సాగుతున్నాయి. పాపం నోరులేని విద్యార్థులు ఎవరితో చెప్పుకోలేరని చులకనగా చూస్తున్నారు. బక్కన్నపాలెం లో ఉన్న విభిన్న ప్రతిభవంతుల ఐటీఐ లో కార్పెంటర్, వెల్డర్, పెయింటర్, షీట్ మెటల్ వర్కర్ వృత్తులకు సంబందించి మొత్తం 84 మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. పేరుకే గొప్ప, బయటికి అర్భటాలు లోపలన్నీ అరకొర వసతులే దర్శన మిస్తున్నాయి. రుచి పచి లేని ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు. మెనూ లో గొప్పగా రుచికరమైన వంటకాల లిస్ట్, ఆచరణకొస్తే నిర్వాహకులు వండే రుచిలేని వంటకం తినలేక పచ్చడి మెతుకులకే పరిమితమాఔతున్న విద్యార్థులు. విద్యార్థులు నిద్రపోయే దగ్గర, టాయిలెట్లు దగ్గర పరిశుభ్రత లోపించడంతో విష పూరిత దోమలు నడుమ విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. ఇప్పటికే ఈ శిక్షణ సంస్థలో ఓ విద్యార్థి అనారోగ్యం ..మిగతా 2లో



### చింతూరు మండలంలో

# పశువుల అక్రమ రవాణా

**అడ్డుకోలేని అధికారులు**

**గోవుల సంరక్షణ కోసం పోరాటం**

**-బిజెపి**



2



# చింతూరు మండలంలో పశువుల అక్రమ రవాణా

## అడ్డుకోలేని అధికారులు

## గోవుల సంరక్షణ కోసం పోరాటం -బిజెపి

చింతూరు మనం న్యూస్ సెప్టెంబర్ 29: చింతూరుర మండలం, కొత్తపల్లి ప్రాంతం పశువుల అక్రమ రవాణాకు ఒక కీలక కేంద్రంగా మారుతోంది. పశువుల వ్యాపారస్తులు ప్రతి శనివారం ఒరిస్సా నుండి వందలాది పశువులను కొనుగోలు చేసి, పశువుల కాపరుల ద్వారా కొత్తపల్లి, లక్కవరం, తులసిపాక ,మారేడుమిల్లి , చోడవరం మీదుగా,గోవులను తరలించడం ఇది ఒక మార్గం కాగా. రెండవ మార్గం కొత్తపల్లి, చింతూరు, కూనవరం మీదుగా గోదారి నది పడవల మీద దాటిస్తూ ఉంటారు. మూడవ మార్గం చింతూరు, ఏడుగురాళ్లపల్లి ,నెల్లిపాక ,భద్రాచలం మీదుగా తరలిస్తూ ఉంటారు విచిత్రం ఏమిటంటే ఈ అన్ని మార్గాలలో కూడా ఫారెస్ట్ , పోలీస్, ఆర్టీవో, సేల్ టాక్స్ సంబంధించి చెక్ పోస్ట్ లు నిర్వహిస్తూ ఉంటారు అయినా ఈ చెక్ పోస్టులు ని దాటి పశువుల అక్రమ రవాణా చేస్తున్నారు అంటే ఇది ఎంత పెద్ద మాఫియాను మనకు అర్థమవుతుంది ఈ మార్గంలో కంటైనర్లు ద్వారా వందల సంఖ్యలో పశువుల్ని కుక్కి రవాణా చేస్తూ ఉంటారు, సరఫరా సమయంలో వాటికి గాలి, నీరు లేక పశువులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ మార్గమధ్యంలో, కొన్ని పశువులు మరణిస్తున్నాయి.



ఈ పరిణామాలపై బీజేపి చింతూరు మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బిజెపి జిల్లా సెక్రెటరీ పాయం వెంకయ్య, తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు భారతీయ జీవన విధానంలో గోవులకు ఉన్న ప్రత్యేకతను గుర్తుచేసి, గోవులను ఈ విధంగా చిత్రహింసలకు గురి చేయడం అన్యాయం అని తెలిపారు. గోవులను తల్లిగా పూజించే మన దేశంలో ఇలాంటి అక్రమ రవాణా తీవ్ర ఆవేదన కలిగించిందని పాడి పశువులు కొనాలంటే పంచాయితీ అధికారులు రహదారి కావాలని అడుగుతూ ఉంటారు కానీ వందల సంఖ్యలో ఈ పశువుల రవాణాను ఇటు పంచాయతీ ,రెవెన్యూ అధికారులు గానీ పోలీసు వారు గాని ఎవరు దీనిపై చర్యలు తీసుకున్న దాఖలాలు ఇంతవరకు కనిపించలేదని ఈ పశువుల మాఫియా కు సహకరిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకొని కేసులు పెట్టి కఠిన శిక్షలు అమలు పరచాలని హిందూ ప్రపంచం కోరుకుంటుందని డివివిఎస్ రమణారెడ్డి తెలియచేశారు. ఈ అక్రమ రవాణా నిలువరించేందుకు ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని, గో సంరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పశువుల అక్రమ రవాణాకు సహకరిస్తున్న చింతూరు కి చెందిన బడా నేతలు, వారికి సహకరిస్తున్న అధికారులు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

“ఈ అక్రమ రవాణా ఇలాగే ఇక ముందు కూడా కొనసాగితే , మేము స్వయంగా ఈ వ్యవహారాన్ని అడ్డుకొని, పశువులను పేద గిరిజనులకు పంచుతాం” అని హెచ్చరించారు. గోవులను రక్షించడమే మన కర్తవ్యమని, గో సంరక్షణ చట్టాలను అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపి నాయకులు స్పష్టం చేశారు.

ఈ పశువుల అక్రమ రవాణా అడ్డుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, గోవుల పట్ల ప్రేమతో వ్యవహరించాలనే సదుద్దేశంతో రమణారెడ్డి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# సమస్యల వలయంలో బక్కన్నపాలెం విభిన్న ప్రతిభావంతుల ఐటీఐ

మొదటి పేజీ తరువాయి...

కారణంతో మరణించిన సంఘటన ఎదురైంది.

## పచ్చడి మెతుకులే పరమాన్నం

పాపం ప్రతిభవంతులైన అ విద్యార్థులు నోరు తెరిచి ఆకలి అని అడగలేరు. రుచిలేని వంటకం బాగోలేదని గొంతెత్తి చెప్పుకోలేరు అని చిన్న చూపు చూస్తున్నారు. ప్రతి రోజు విద్యార్థులకు మూడు పూటలా పెట్టె ఆల్పాహారం, భోజనం కి సంబంధించి ఒక మెనూ చార్టర్ ని ఏర్పరిచారు. కానీ అది అలంకార ప్రాయంగానే మిగిలిందని చెప్పుకోవాలి. ఎందుకంటే మెనూ ప్రకారం అక్కడ విద్యార్థులకు భోజన సదుపాయాలు కల్పించడం లేదు. నీరు లాంటి చారు, రుచి లేని కూర, ఉడికి ఉడకని అన్నం విద్యార్థులకు పెడుతున్నారు. దీనితో అ విద్యార్థులు బయటికి చెప్పుకోలేక వాళ్ళు వొండిన భోజనం తినలేక పచ్చడి మెతుకులే పరమన్నామని తింటున్నారు. మరి కొంతమంది విద్యార్థులైతే అ తిండి తినలేక బయట పడేస్తున్నారు.

## అపరిశుభ్రమైన పరిసరాలు, టాయిలెట్లు

విద్యార్థులు పడుకునే స్థలమైతే మరి దయనీయంగా మారింది. పూర్తి స్థాయిలో దుమ్ము ధూళి మధ్య విద్యార్థులు పడుకుంటున్నారు. సరిగ్గా తిరగని ఫ్యాన్లు తో ఉక్కపోత, దోమలతో నిద్ర హారాలు లేని చదువులు సాగిస్తున్నారు. భారీగా వర్షాలు కురిస్తే స్లాబ్ లికై వర్షపు నీరు వాళ్ళు పడుకునే స్థలంలో నీటి చుక్కలు పడుతున్నాయి. ఇక టాయిలెట్లయితే మురుగు, తీవ్రమైన దుర్వాసనతో ముక్కు మూసుకొని అటువైపు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.




## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

ఇంతటి అపరిశుభ్రమైన వసతులతో, రుచి లేని భోజనంతో, చుట్టూ దట్టమైన చెట్లు, విషపూరితమైన దోమలతో విద్యార్థులకు శిక్షణ పేరిట వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మరి దివ్యాంగులు అంటే అధికారులకు అంత చిన్న చూపు ఎందుకో అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి

భీమిలి నియోజకవర్గం పరిధిలో ఉన్న బక్కన్నపాలెం విభిన్న ప్రతిభవంతుల ఐటీఐ ను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అ సంస్థను పరిశీలించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటే విద్యార్థులకు మంచి వసతులు కలిగి వారికీ నాణ్యమైన భోజనం లభించే అవకాశం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రక్షాళన జరగాల్సిందేనని విద్యార్థుల తల్లి తండ్రులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సాగర తీరంలో స్వచ్ఛతా హీ సేవా

మొదటి పేజీ తరువాయి...

డాక్టర్ నరేష్ కుమార్ , జోనల్ కమిషనర్ పి.సింహాచలం లతో కలిసి అదనపు కమిషనర్ మాట్లాడుతూ దేశంలోనే విశాఖ నగరం పరిశుభ్ర నగర ఖ్యాతిని దక్కించుకునేందుకు, స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రథమ స్థానమే లక్ష్యంగా స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిన “స్వచ్ఛతా హీ సేవా” కార్యక్రమాలను నగరంలో ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా సంపూర్ణ స్వచ్ఛత, స్వచ్ఛత లక్షిత్ ఎకాయి నినాదంతో జోన్ 3 పరిధిలోగల బీచ్ సబ్ మెరైన్ సమీపంలో జీవీఎంసీ,ఐ ఎన్ ఎస్ విశ్వకర్మ, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగులతో సంయుక్తంగా చేపట్టిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం జోన్ -2 పరిధిలో జోడుగుళ్ళ పాలెం సముద్ర తీర ప్రాంతంలో సంపూర్ణ స్వచ్ఛత నినాదంతో వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాన్ని నిర్వహించడమైనదని , పారిశుద్ధ్య విధుల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరిచిన పారిశుధ్య కార్మికులను అభినందిస్తూ వారిని సన్మానించడమైనదని, సఫాయిమిత్ర, పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ దిశగా సఫాయిమిత్ర సురక్షా శిబిరాలలో వారికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించి భద్రతాపరమైన వస్త్రాలను, పనిముట్లను, సంక్షేమాలను జీవీఎంసీ అందించడం జరుగుతోందన్నారు.




సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి చెప్పాలం టూ ప్రజా అవగాహన కొరకు వస్త్ర సంచులను ఉచితంగా పంపిణీ చేయడమైనదని, నగరంలో పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా విశాఖ నగరం పరిశుభ్రంగా, సుందరంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రజల అవగాహన కొరకు ప్రజలను, ప్రభుత్వ ,ప్రైవేటు ,విద్యా , వైద్య , స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తూ “స్వచ్ఛతా హీ సేవా” కార్యక్రమాలను విస్తృతంగా జీవీఎంసీ నిర్వహించడం జరుగుతుందన్నారు . అనంతరం స్వచ్ఛత కి భాగీ దారి, సంపూర్ణ స్వచ్ఛత, శుభ స్వభావ్ స్వచ్ఛత- సంస్కార స్వచ్ఛత, ఐ సపోర్ట్ స్వచ్ఛ సర్వేక్షన్ 2024 ,”స్వచ్ఛతా హీ సేవ” సెల్ఫీ బూత్ తదితర ప్లకార్డులను ప్రదర్శించి ప్రజలకు అవగాహన పరచడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, బి.ప్రసాద్ రావు ,జోన్ టూ హెల్త్ ఆఫీసర్ ఎన్ .కిషోర్, ఐఎన్ఎస్ విశ్వకర్మ అధికారులు ప్రతినిధులు, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగులు,విద్యార్థులు, చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు , శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి జోలికొస్తే ఖబర్దార్

విశాఖపట్నం సెప్టెంబర్ 29 మనం న్యూస్: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ ఉపాధి జోలికి వస్తే ఖబడ్దార్ అని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు ప్రభుత్వ యాజమాన్యాలను హెచ్చరించారు. ఆదివారం స్టీల్ సిఐటియు కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో మహా పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్ర కూర్మన్నపాలెం దీక్షా శిబిరం నుంచి వడ్లపూడి, పాత గాజువాక, పెదగంట్యాడ నెల్లిముక్కు స్టేజి వరకు నిర్వహించారు. దీనిని జిల్లా సిఐటియు నాయకులు ఎం జగ్గు నాయుడు, ఆర్ ఎస్ వి కుమార్ ప్రారంభించారు. పాదయాత్ర అనంతరం నెల్లిముక్కు వద్ద బహిరంగ సభ నిర్వహించారు.

ఈ సభకు ముఖ్య వక్తగా రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రభుత్వ, యాజమాన్యాల వైఫల్యాలను కప్పిబుచ్చుకోవడం కోసం ఆ నేరాన్ని కార్మికులపై నెట్టడం కోసం కాంట్రాక్ట్ కార్మికులను బలి చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే కాంట్రాక్ట్ కార్మికులను ఉపాధికి దూరం చేస్తున్నారని ఆయన అన్నారు. వీరిలో తమ విలువైన భూములను ఈ ప్లాంట్ కోసం ఇచ్చిన నిర్వాసితులు ఉన్నారన్న సోయ లేకుండా ప్రభుత్వ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని ఆయన వివరించారు. ఆనాటి పాలకులు ఇచ్చిన హామీని గాని, నేటి పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గాని మరచి నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వంత పాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కూడా అనుమానిస్తున్నామని ఆయన అన్నారు. కనుక ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.




జిల్లా సిఐటియు అధ్యక్షులు కె ఎం శ్రీనివాస్, జిల్లా నాయకులు బి జగన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణలో అలసత్వాన్ని ప్రదర్శించడం తోనే నేడు ఈ గతి పట్టిందని వారు అన్నారు. స్థానిక పార్లమెంటు, శాసనసభ్యులు ఎన్నికల ముందు చేసిన పోరాటాలను నమ్మి ఇక్కడ ప్రజానీకం వారికి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీని ఇచ్చారని వారు వివరించారు. కనుక ఈ నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా నేడు ప్లాంట్ లో జరుగుతున్న పరిణామాలు ఉన్నాయని వారు అన్నారు. కనుక స్థానిక పార్లమెంట్, శాసన సభ్యులు తమ గళాన్ని విప్పి కేంద్ర ప్రభుత్వ యాజమాన్యాల వైఖరిని ప్రశ్నించాలని వారు డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడిపించడం చేతకాని యాజమాన్యం కార్మికుల సంఖ్య పైన, వారి హక్కుల పైన మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని వారు తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యాజమాన్యాలు తమ వైఖరిని మార్చుకొని దీనిని పూర్తిస్థాయి ఉత్పత్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

స్టీల్ సిఐటియు కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్షులు జి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, గౌరవాధ్యక్షులు ఓ వి రావు మాట్లాడుతూ స్టీల్ కాంట్రాక్ట్ కార్మికులకు పోరాటాలు కొత్త కాదని పోరాటాలతో సాధించుకున్న హక్కులపై ప్రభుత్వ యాజమాన్యాలు దాడి చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు. ప్రభుత్వ యాజమాన్యాల అణిచివేతకు నిరసనగా ఐక్య ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వారు అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు సత్యవతి, వివి రమణ, పి నారాయణ రావు, ఆదిరెడ్డి శ్రీను, మసేన్, సోమేశ్, కెపి సుబ్రహ్మణ్యం, శశిభూషణ్, బొట్టు నరసింహారావు, సూర్య కుమార్, కృష్ణ, వరహాలు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.








# అనుమతి లేకుండా ఫుట్పాత్ ధ్వంసం

మధురవాడ సెప్టెంబరు 30మనం న్యూస్ : ఏడోవార్డు మిధిలాపురి వుడా కాలనీ ప్రధాన రహదారిలో అపోలో ఫార్మసీ పక్కన వైకాపా నాయకుడు అనుమతి లేకుండా రోడ్డు పక్కన ఫుట్పాత్ తొలగించాడు. ప్రజల నడకదారి కోసం వుడా రహదారి అభివృద్ధిలో భాగంగా దీనిని నిర్మించింది. కాని సంబంధిత నాయకుడు అవేమీ పట్టనట్టు తన కారు వెళ్లేందుకు ఫుట్పాత్ను ధ్వంసం చేశాడు. ఈ పనుల కారణంగా మురుగునీటి వ్యర్థాలు ప్రవహించే భూగర్భ పైప్లైన్ దెబ్బతింది. దీంతో స్థానికంగా తీవ్రమైన దుర్వాసన వ్యాపించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొద్ది రోజుల క్రితం ఇదే ప్రదేశంలో భారీ వృక్షాల చెట్ల కొమ్మలను సైతం నరికి వేసినా జీవీఎంసీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజల ప్రయోజనార్థం నిర్మించిన ఫుట్పాత్ల ఎవరికి నచ్చినట్టు వారు తొలగించడం ఎంత వరకు సమంజసమని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీనిపై ఏడో వార్డు కార్పొరేటర్ చొరవ తీసుకొని ప్రజల నడకదారిని అనుమతి లేకుండా తొలగించడంపై వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే వార్డు తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిళ్లా వెంకట్రావు జీవీఎంసీ, పీఎంపాలెం సీఐ జి బాలకృష్ణకు వినతిపత్రం అందించి ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# జివిఎంసి లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**

విశాఖపట్నం, సెప్టెంబర్ 29 మనం న్యూస్ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2024 సెప్టెంబర్ 30 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 30 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.



# ఆంధ్రలో క్రికెట్ అభివృద్ధికి సహకరించండి

**బీసీసీఐ అధ్యక్ష, కార్యదర్శులను కోరిన ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ బాబు**

మధురవాడ సెప్టెంబరు 30 మనం న్యూస్ : ఆంధ్రలో క్రికెట్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబు ఆదివారం బీసీసీఐ అధ్యక్ష, కార్యదర్శులు రోజర్ బిన్నీ, జై షా లను కోరారు. బీసీసీఐ ఆహ్వానం మేరకు బెంగళూరులో సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ప్రారంభోత్సవం, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బీసీసీఐ) నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఇందులో భాగంగానే ఆంధ్ర నుంచి ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ బాబు హాజరయ్యారు. దేశీయ క్రికెట్ క్రీడా రంగాన్ని బలోపేతం కోసం బీసీసీఐ తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా వారు అభినందిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో కూడా క్రికెట్ అభివృద్ధికి సహకారం అందించాలని, కొత్త స్టేడియం ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బీసీసీఐ అధ్యక్ష, కార్యదర్శులకు విజ్ఞప్తి చేశారు.



# రైతు కళాభారతి లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు మేళా



అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని స్థానిక గవరపాలెం రైతు కళాభారతి లో ఆదివారం రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసిఎన్ఎఫ్) ఆధ్వర్యంలో మార్కెటింగ్ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేళా లో ప్రకృతి వ్యవసాయ క్షేత్రం లో పండిన ఉత్పత్తులను ప్రదర్శించి, అమ్మకాలు జరపడం జరిపారు. ఈ స్టాల్స్ ను అనకాపల్లి జిల్లా పకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారి లచ్చన్న సందర్భ%శ%చి రైతులు పకృతి వ్యవసాయంలో పండించిన పంటలకు మంచి గిరాకీ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఎన్ఎఫ్ఎ వర్మ, మార్కెటింగ్ ఎంటి అప్పలరాజు, పెద్ద ఎత్తున రైతులు, వ్యాపారవేత్తలు, అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ మీడియా అవార్డ్స్ - 2024

విశాఖపట్నం, సెప్టెంబర్ 29 మనం న్యూస్ : ఉపకార్ చార్టిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మీడియా అవార్డ్స్ - 2024 ఘనంగా జరిగింది. అవార్డులు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. డాబాగార్డెన్స్ లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం కన్నుల పండుగ సాగిన కార్యక్రమంలో 65 మంది జర్నలిస్టులను కంచర్ల అచ్యుతరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అచ్యుతరావు మాట్లాడుతూ సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులు అంటే తనకు ఎంతో అభిమానం, గౌరవం అన్నారు సమాజంలో మీడియా లేకపోతే బాహ్య ప్రపంచంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదన్నారు. అటువంటి మీడియాకు ఉపకార్ ఛారిటుబుల్ ట్రస్టు ద్వారా 10లక్షలు సంక్షేమ నిధికి కేటాయిస్తున్నట్టు చెప్పారు. ప్రతీ జర్నలిస్టుకి ఆరోగ్య పరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ ట్రస్టు ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటుందన్నారు. తమ ట్రస్టు ఎవరి సహాయ సహకారాలు తీసుకోకుండానే తమ సంస్థల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్టు ఆయన వివరించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో వివిధ హెూదాల్లో పని చేస్తున్నవారిని జర్నలిస్టులను, వీడియో జర్నలిస్టులను సత్కరించడం అభినందనీయం అని వారికి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఏడాది మరింత ప్రతిష్టత్మాకంగా రాష్ట్ర వ్యాప్తంగా వున్న జర్నలిస్టులకు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర స్థాయి "మీడియా అవార్డ్స్ ను అందించ నున్నట్టు ప్రకటించారు కార్యక్రమంలో జాతీయ విలేకరుల సంఘం కార్యదర్శి జి శ్రీనుబాబు, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు ఆర్ నాగరాజ్, విశాఖపట్నం ఉపకార్ చార్టిబుల్ ట్రస్ట్ మే నేజర్ సుధీర్, సీనియర్ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు కొమ్ము కాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..!!




అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): జీవీఎంసీ అనకాపల్లి జోన్ 7 లో అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు అండగా ఉంటూ జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతూ అవినీతి అక్రమాల కు కేరఫ్ అడ్రస్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టణంలో అనేక నిర్మాణాలకు కొమ్ము కాస్తున్నారని అల్ ఇండియా ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వానపల్లి రమణ అర్పించారు. ఒక ప్రకటన లో అయన మాట్లాడుతూ జీవీఎంసీ అవినీతి అక్రమాలను సక్రమాలు చేస్తూ తమదైన శైలిలో సొమ్ము చేసుకుంటూ అనకాపల్లి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమాలకు అడ్డగా మారారన్నారు. వివరాల్లోకి వెళితే ఎవరైనా బిల్డింగ్ నిర్మాణానికి అనకాపల్లి జీవీఎంసీ అధికారులను సంప్రదిస్తే నిర్మాణం మొత్తం అధికారులు చేతికి వెళ్లిపోతుందని నిర్మాణదారుడు నిమిత్తమాత్రుడుగా మాత్రమే మారుతాతున్నాడని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డింగ్ ఓనర్ తో బిల్డింగ్ పర్మిషన్ తీసుకుని నచ్చినట్లు కట్టుకో దీనికోసం ప్రభుత్వానికి కొద్దిపాటి పైకం మాత్రమే కట్టించుకుంటాము నిర్మాణానికి సెట్ బ్యాక్ లు లేకపోయినా, కాలువలు, రోడ్లు ఆక్రమించుకున్న కట్టుకున్న సెల్లార్ అనుమతులు లేకపోయినా రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేసిన ఏదో చిన్న లోపం ఉన్నట్లు నోటీసులు ఇస్తాం ఎవరైనా ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చాం అని చెబుతాం అంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి తమ ఆదాయంగా మార్చుకుంటున్నారన్నారు. దీనికి నిదర్శనం జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా నిబంధన లకు విరుద్ధంగా చేపడుతున్న బిల్డింగ్ నిర్మాణమే సాక్షామని అన్నారు. ఎవరైన బిల్డింగ్ నిర్మాణదారులు జీవీఎంసీ అధికారుల మాటలు వినకపోతే రూల్స్ ప్రకారం నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నారని, బిల్డింగ్ ఓనర్లు మనకెందుకులే వీరు చెప్పినట్లే చేద్దాం అనుకుంటూ నిర్మాణాలు చేస్తున్నారన్నారు. ఈ వచ్చే ఆదాయం అధికారులు కింద నుంచి పైదాకా వాటాలు వేసుకుంటూ లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని అందుకే ఎప్పుడైనా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకుంటే జీవీఎంసీ అధికారుల వద్ద కోట్ల రూపాయలు దొరుకుతున్నాయని, అధికారులకు జీతాలు సరిగా ఇవ్వక ఇలా చేస్తున్నారని ఎవరైనా అనుకుంటే పొరపాటని, వేలాది రూపాయల జీతాలు తీసుకుంటూ లక్షలాది రూపాయల అక్రమాల పర్వానికి చాలాకాలంగా తెర లేపారన్నారు. ఎవరైనా నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే జీవీఎంసీ అధికారులు ఫోన్లు పనిచేయవని, అందుబాటులో అధికారులు ఉండరని ఇలాంటి అధికారులపై ఏసీబీ దృష్టి సారించాలని అల్ ఇండియా ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వానపల్లి రమణ కోరుతున్నారు.

# రాకాసిరాయి కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

## రూ.10 లక్షల పిఆర్ నిధులు మంజూరు



ముంచంగిపుట్టు సెప్టెంబర్ 29(మనం న్యూస్)

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో గల కరిముఖిపుట్టు పంచాయతీ రాకాసిరాయి గ్రామ సమీపంలో కల్వర్టు శిథిలావస్థకు చేరింది. దీంతో అటుగా వెళ్లే భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో స్థానిక సర్పంచ్ గొల్లోరి పూలమొతి ప్రత్యేక చొరవ తీసుకుని అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందిస్తూ పీఆర్ నిధులు 10 లక్షలు మంజూరు చేయడంతో ఆదివారం స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి ముంచంగిపుట్టు నుండి కుమడ వెళ్ళే వాహనదారులు కరిముఖిపుట్టు నుండి తాంగుల మీదుగా రూడకోట వెళ్లవలసిందిగా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయికుమార్ తెలిపారు. భారీ వాహనాలు వెళ్లేందుకు రోడ్డు ప్రక్క డైవర్షన్ ఇవ్వడానికి వీలుపడకపోవడంతో ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేందుకు డైవర్షన్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఇదీ ప్రధాన రహదారి కావడంతో వాతావరణం అనుకూలిస్తే ఆరు రోజుల్లోనే కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, ఈ ఆరు రోజులపాటు తాత్కాలికంగా వాహన రాకపోకలు ఈ మార్గంలో నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని వాహనదారులందరూ గమనించి సహకరించవలసిందిగా ఆయన కోరారు. కల్వర్టు నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమంలో వైసిపి నాయకులు అర్జున్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ చైర్మన్ పీలాకు అభినందనలు తెలిపిన భీమరశెట్టి రాంకీ

అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ని జనసేన నియోజకవర్గ ఇంఛార్జి భీమరశెట్టి రాంకీ అభినందనలు తెలియజేశారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనలతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ. 4 లక్షల 50 వేల చెక్కును (ఎల్ఓసీ) ఆడారి ధనలక్ష్మి కుటుంబ సభ్యులకు వారు అందజేశారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, కర్రీ బాబీ, పచ్చికూర రాము, దొర తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

**ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్లావు గణేష్?**

**దసరా సెలవులకి నర్సీపట్నం వచ్చావా !**

**నర్సీపట్నం కౌన్సిలర్ గనమిరెడ్డి మధు**



నర్సీపట్నం సెప్టెంబర్ 29 (మనం న్యూస్):- నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను తప్పు పట్టించేందుకు మాజీ శాసనసభ్యులు, వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఆయన అన్నారు. ఓడిన తరువాత ఇప్పటివరకు ఎక్కడికి వెళ్లాడో తెలియదు అని ఆయన అన్నారు, దసరా సెలవులకు వెళ్లి వచ్చివా గణేష్ అని ఆయన విమర్శించారు. గత ఐదు సంవత్సరాలలో మీరు ఆధ్యాత్మికంగా మీరు భగవంత్లకు చేసింది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు, మరిడ్మాంబ జాతర ను, వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమాలను మేము చాలా వైభవంగా జరిపేవారమని ఆయన అన్నారు. ఈ రెండు దేవాల యాలను తీసుకువెళ్లి దేవాదాయ శాఖలో కలిపేసారని ఆయన అన్నారు. ఈ విధంగా మీరు చేయడం వల్ల ప్రజలు మిమ్మల్ని ఏ విధంగా తిట్టుకున్నారో మీకు తెలియదా అని ప్రశ్నించారు! మీ ప్రభుత్వంలో మరిడి మాంబ పండుగను ఆపుదామని చూశారు, మైలుతో ఆలయంలోకి ప్రవేశించారు, అంతేకాకుండా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువు భక్తులు ఆరాధ్య దైవంగా కొలిచే కలియుగ దేవస్థానం కలియుగ భగవం తుడైన వెంకటేశ్వర స్వామి గుడిలో లడ్డు వ్యవహారంలో పంది కొవ్వును నూనెగా కరిగించి నెయ్యిగా వాడారని, దీంతో దేశ ప్రజలంతా బాధపడుతున్నారని ఆయన అన్నారు. మీకు భగవంతుడి మీద భక్తి కానీ, చిత్తశుద్ధి కానీ ఉంటే అన్య మతస్థుడు అయిన మీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం నందు డిక్లరేషన్ మీద ఎందుకు సంతకం చేయడం లేదో మీరు ఏనాడైనా ప్రశ్నించారని ఆయన అన్నారు. హిందూ దేవుళ్ళైన కలియుగ భగవంతుడైన వెంకటేశ్వర స్వామి మీద ప్రేమాభిమానాలు ఉన్నట్లు నటిస్తున్నారు తప్ప గత ఐదు సంవత్సరాలలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులు గురించి మీకు తెలియదా? రామతీర్థం లో ఉన్న రాములు వారు తలనరికారని, అంతర్వేదిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథాన్ని తగలబెట్టారని, విజయవాడ గుడిలో ఉన్న వెండి సింహాల విగ్రహాలను ఎత్తుకొని వెళ్లారని అప్పుడు మీరు ఏం చేశారని ఆ సమయంలో మీరు ఏమైనా ఖండించారని, ఇవన్నీ తప్పులు కాదా అని ఆయన వెళ్ళబుచ్చారు. ఇంత జరుగుతున్న ఆ సమయంలో మీ నోట్లో ఏం పెట్టుకున్నారని ఆయన ప్రశ్నించారు . ఇప్పటికైనా మీరు జగన్మోహన్ రెడ్డికి తిరుమల తిరుపతి దేవస్థానం లో ఉన్న లడ్డు ప్రసాదం పై పంపించిన నెయ్యికి ల్యాబ్ ల్యాబ్ వారు రిపోర్ట్ లో వచ్చిన తప్పులు గురించి ఆయనకు చెప్పారా అన్నారు, ఇందులో తప్పు ఎక్కడ జరిగిందో అని ఎంక్వైరీ చేయమని మీరు %శ్రీ% చెప్పారా అని ప్రశ్నించారు. తప్పు జరిగిందని చెబితే మీరెందుకు భుజాలు తడుముకొంటున్నారో అర్థం కావటం లేదని ఆయన అన్నారు. ప్రజల మనసులను తప్పుదారి పట్టించడం కోసం కూటమి అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల గురించి తప్పుడు అభిప్రాయాలు వెల్లడిస్తున్నారని ఆయన అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నెలలోనే ఏడు వేల రూపాయలు పెన్షన్ ని అవ్వదాతలు అందజేశామని, డిఎస్సీ కి సంబంధించిన ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసామని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని ఆయన వివరించారు. ఇవన్నీ కాకుండా మరిడిమాంబ ఆలయంలో ఆభరణాల గురించి మీరు గాని మీ వెనుక ఉన్న నాయకులు గాని ప్రశ్నించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చేనేతలకు న్యాయం చేయాలని గంటాకు వినతి

తగరపువలస, సెప్టెంబర్ 29, మనం న్యూస్: జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను కలసి చేనేతలకు న్యాయం చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన జిల్లా లో సుమారు 2 లక్షల 40 వేల మంది పద్మశాలి కులానికి చెందిన వారు ఉండగా వారికి కాదని దేవాంగుల కులానికి



చెందిన వారికి జిల్లా డైరెక్టర్ పదవిని కూటమి ప్రభుత్వం ఇవ్వడం సరికాదని అన్నారు. దేవాంగులకు కమ్యూనిటీ కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని చేసి వారికి తగు న్యాయం చేయాలని వారి పదవులు వారికే కేటాయించాలని కోరారు. జిల్లా కు సంబంధించి పద్మశాలి కులానికి డైరెక్టర్ పదవి కేటాయించాలని కోరారు. దీనిపై స్పందించిన గంటా ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని జిల్లా అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాసరావు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు గడ్డం గంగరాజు, ప్రధాన కార్యదర్శి తెడ్లాప అప్పారావు, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, విభజన విభాగ అధ్యక్షులు మామిడి సత్యనారాయణ, విభజన విభాగ ప్రధాన కార్యదర్శి నూలు రాము, కోశాధికారి నేమాల శ్రీకాంత్, తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు చిత్త రాము, సత్యనారాయణ, పద్మశాలి కోసూరి ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.




## సుప్రీంకోర్టు అడ్వకేట్ పోలి నాయుడుకు ఘనంగా సన్మానం

విశాఖపట్నం, సెప్టెంబర్ 29 మనం న్యూస్: హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు అడ్వకేట్ గా నియమితులైన పోలినాయుడు ని ఇఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ ఘనంగా సత్కరించింది. సన్మాన గ్రహీత కు దృశ్యాలువా కప్పి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. ట్రస్ట్ చైర్ పర్సన్ టి ఎస్తేరు రాణి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన సభకు విశాఖపట్నం కు చెందిన స్టేట్ కమిటీ లీడర్ సామ్యూల్ సాంబ, స్టేట్ కమిటీ లీడర్ జాన్, విశాఖ పాస్టర్ జార్జ్, విశాఖ జిల్లా కమిటీ%యి% గోవిందరాజు, స్టేట్ కమిటీ లీడర్ నున్న వీరాంజనేయులు, స్టేట్ కమిటీ వాలంటీర్ టీ నరేంద్ర, బాపట్ల కమిటీ లీడర్ బాబురావు, పల్నాడు జిల్లా స్టేట్ కమిటీ సభ్యులు బాబురావు, దేవరకొండ నాగేశ్వరరావు, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు షారుణ్, తెలంగాణ స్టేట్ కమిటీ లీడర్ జి వి సుబ్బారావు, గుంటూరు జిల్లా స్టేట్ కమిటీ లీడర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల ట్రస్ట్ ప్రతినిధులు శ్రేయోభిలాషులు హాజరయ్యారు.

## ఋషికొండబీచ్‌లో యువకుడిని కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డు

విశాఖపట్నం, సెప్టెంబర్ 29 మనం న్యూస్: విశాఖపట్నం ఋషికొండ బీచ్ లో మునిగిపోతున్న యువకుడిని జీవీఎంసీ లైఫ్ గార్డు రక్షించడమైనదని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

నగరంలో గల మధురవాడకు చెందిన ఐదుగురు స్నేహితులు ఆదివారం నగరంలో ఋషికొండ బీచ్ లో సరదాగా గడిపేందుకు వచ్చారని, వారిలో మధురవాడకు చెందిన K.హేమంత్ 23 సంవత్సరాలు గల ఒక యువకుడు రిప్ కరెంటు లో పడి బీచ్ లోపలికి వెళ్ళిపోతూ మునిగిపోతున్న అతనిని నగరంలో బీచ్ ప్రాంతాల్లో నిత్యం నిఘాలో ఉంటున్న జీవీఎంసీ లైఫ్ గార్డు టి. సతీష్ గమనించి ఆ యువకుడు ను రక్షించి బయటకి తీసుకువచ్చి మిగిలిన స్నేహితులకు అప్పగించడం జరిగినదని అదనపు కమిషనర్ తెలిపారు.

విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాటకులు, విహార యాత్రికులు, నగర ప్రజలు విశాఖ సముద్రతీరాలను, అందాలను తిలకిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించాలన్నారు, అంతే కాకుండా సముద్రంలో స్నానాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని , సముద్ర తీరాలలో జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ సందర్శకులు బీచ్ లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్ లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని అదనపు కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.





## కోయ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 29: చింతూరు మండలం రామన్నపాలెం గ్రామంలో కోయ (గోండి) ధర్మ పరిరక్షణ ప్రచారం సమితి ఆధ్వర్యంలో రెండవ అవగాహన సదస్సు అక్టోబర్ 2వ తేదీన జరుగనుంది. ఈ సదస్సులో కోయ జాతి పరిరక్షణ, కోయ గ్రామాలలో పెళ్లిళ్లు, పండగలు జరుపుకునే విధానం, ఆ సాంప్రదాయాల ఆవిర్భావం, గోత్ర నామాల ఉత్పత్తి వంటి అనేక ముఖ్య అంశాలు చర్చించనున్నారు.

ఈ అవగాహన సదస్సులో పాల్గొనేందుకు గ్రామ పూజారులు, పటేలు, పిన పెద్దలు, యపార్లు మరియు గ్రామ పెద్దలు అందరినీ ఆహ్వానించారు. రామన్నపాలెం గ్రామంలో ఈ సదస్సు ద్వారా కోయ జాతి ధర్మ పరిరక్షణపై మరింత అవగాహన కల్పించడమే లక్ష్యం. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, పల్లాల రమణా రెడ్డి, కారం శంకురమ్మ, ఇరకం నాగమణి, పొడియం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంటోనీ పూర్వ విద్యార్థులు భోజన వితరణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 29 మనం న్యూస్: సెయింట్ ఆంథోనీ 1989-90 పూర్వ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగంగా భోజన వితరణ చేశారు. సెయింట్ ఆంథోనీ స్కూల్ బోర్డింగ్ లో ఉన్న 40 మంది విద్యార్థులకు ఆదివారం రెండు పూటలా బోజన సదుపాయము ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల సంఘంగా ఏర్పడి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగా కిరణ్, చీఫ్ సూపరింటెండెంట్, ఈస్ట్ కోస్ట్ రైల్వే 1989-90 ఎస్ ఏ ఎస్ పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు హాజరయ్యారు.

## శారదా నది ద్వారా వరద నీరు 2,500 క్యూసెక్కులు విడుదల

దేవారపల్లి సెప్టెంబర్ 29( మనం న్యూస్) :- మండలంలో రైవాడ జలాశయంలోకి 2500 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరిందని జలాశయం ఇంచార్జ్ డి ఈ ఈ జి.సత్యం నాయుడు



తెలిపారు. ఎగువ నుంచి వచ్చే వరద నీరు పెరగడంతో రెండు గేట్లు ద్వారా వరద నీటిని శారదా నదిలోకి విడిచి పెడుతున్నారు. నది తీర ప్రాంత వాసులు అంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున రాత్రికి మరింత పెంచే అవకాశం ఉందన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో అనకాపల్లి న్యాయవాదుల ప్రతిభ

అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో అనకాపల్లి బార్ అసోసియేషన్ నుంచి పాల్గొన్న న్యాయవాదులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. షటిల్ క్యారమ్స్ చెస్ పోటీలను ఈ నెల 28, 29 తేదీలలో ఘనముగా నిర్వహించారు. అనకాపల్లి నుంచి షటిల్ లో న్యాయవాది రోమాల అప్పలనాయుడు రన్నర్ గా నిలిచారు. క్యారమ్స్ లో ఒమ్మి గంగాధర్ రన్నర్ గా నిలిచారు. ఆడారి స్వామి అత్యుత్తమ ప్రదర్శన తో ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పోటీల్లో గెలిచి బార్ అసోసియేషన్ ఉనికిని చాటిన న్యాయవాద క్రీడాకారులను ప్రెసిడెంట్ ఎం జె వి ఎన్ కుమార్, సెక్రెటరీ దుర్గారావు తదితరులు అభినందించారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

దేవరాపల్లి, సెప్టెంబర్ 29( మనం న్యూస్):- మండల పరిధిలోని వేచలం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1994-95 విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత జ్ఞాపకాలును నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా



ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 30 సంవత్సరాల తర్వాత తమ స్నేహితులను,తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి బోనెల నాగరాజు ఆధ్వర్యంలో, నౌడు అప్పారావు మాస్టర్ సారథ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తాతబాబు( సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్),కిషోర్,వేమన,రామకృష్ణ,రాంబాబు,జగన్, పూర్వ మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

### టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి

### నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణం, గవరపాలెం లోని నూకాంబికా అమ్మవారి గుడి దగ్గర లో సత్యా లక్ష్మీ గ్రాండ్ కళ్యాణ మండపంలో సోమవారం జరిగే అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో టీడీపీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపు నిచ్చారు. అక్టోబర్ నుండి ప్రారంభం అయ్యే టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు, శిక్షణ అంశాలపై రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు దాడి వీరభద్రరావు, టీడీపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్, టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, ఇతర పెద్దలు పాల్గొంటారు. కావున అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, అన్ని బూత్, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జిలు, అన్ని వార్డుల అధ్యక్షులు కార్యదర్శులు, అన్ని గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ అన్ని అనుబంధ విభాగాల నాయకులు, తెలుగు యువత సభ్యులు, మహిళలు, ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# కొత్తూరు పంచాయితీలో గ్రాస్ కటింగ్ మిషన్‌ను ప్రారంభించిన సర్పంచ్, పాలకవర్గం



అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): మండలంలోని మేజర్ పంచాయితీ లో కొత్త గా కొనుగోలు చేసిన గ్రాస్ కటింగ్ మిషన్ ను ఆదివారం సర్పంచ్ సప్పారపు లక్ష్మి ప్రసన్న వరహాలు బాబు, పాలకవర్గం సభ్యులు కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా సర్పంచ్ సప్పారపు లక్ష్మి ప్రసన్న వరహాలు బాబు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలు తో పంచాయతీ లో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ పంచాయతీ కి కొత్త రూపు రేఖలు తీసుకొచ్చే క్రమంలో కొత్తూరు చెరువు లో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ చుట్టుపక్కల భారీ గా గడ్డి మొలచి వాటిలో పాములు, ఇతర కిటకాలు చేరుతున్నాయని వాకింగ్ చేసే వాకర్స్ ఇబ్బందులు పడకుండా డూప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చలువ తో విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం నిధులు లతో పంచాయతీ లో పారిశుద్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, త్రాగునీరు సమస్యలు పరిష్కరించడానికి అవకాశం కలుగుతుందని దీనికి లో భాగంగా రూ. 16 వేలు తో గడ్డి, మొక్కలు, మోడులు తొలగుంచడానికి వీలుగా గ్రాస్ కటింగ్ మిషన్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సహకారం తో కొత్తూరు చెరువు ను లైటింగ్ తో కొన్ని హంగులు తో పార్క్ వాతావరణం ఏర్పాటు చేసి చెరువులో బోట్ షికారు ఏర్పాటు చేసి పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2 వ విడత లో రావలసిన 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అయితే పంచాయతీ ని పాలకవర్గం ప్రోత్సాహం తో మరింతగా అభివృద్ధి, ప్రగతి పథం లో పంచాయతీ ని ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సప్పారపు లక్ష్మి ప్రసన్న వరహాలు బాబు, వార్డు మెంబర్లు తాడి చక్రవర్తి, నీటిపల్లి రాజు, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# బోటు ప్రమాద బాధితులను కలసిన దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం సెప్టెంబర్ 29 మనం న్యూస్: విశాఖ ఫిషింగ్ హార్బర్ నుండి వేటకు వెళ్ళి ఆదివారం తెల్లవారు జామున 4గంటల సమయంలో పూడిమడక సమీపంలో బోటు అగ్నికి ఆహుతైన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. బాధితులను కలసి వారికి ప్రభుత్వం నుంచి సహకారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో 37 వార్డ్ అధ్యక్షులు, మత్స్యకార నాయకులు రవి, బోటు ఓనర్ బడే సూర్యనారాయణ, తోటయ్య, మసేనమ్మ పాల్గొన్నారు.





# రాష్ట్ర అర్బన్ ఫైనాన్సు కార్పొరేషన్ చైర్మన్ పీలాకు అభినందనలు తెలిపిన రత్నకుమారి

అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): రాష్ట్ర అర్బన్ ఫైనాన్సు అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా అనకాపల్లి పార్టీ కార్యాలయ%శీ% లో పీలా ను రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి కలసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు.

# వసతి గృహం విద్యార్థినిలకు పాటల పోటీలు

తగరపువలస, సెప్టెంబర్ 29, మనం న్యూస్: జీవీఎంసీ 1వ వార్డ్ కొండపేట సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహమును వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు పరిమి భువనేశ్వరి సందర్శించారు. వసతి గృహంలో లభిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం బాలికలకు ఆటవిడుపుగా పాటలు పోటీలు నిర్వహించారు. విజేతలుకు బహుమతులు అందచేశారు. పాటలు నేర్పించిన టీచర్ జ్యోతి కి దుస్సాలువతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో వార్డెన్ రమాదేవి, జనసేన నాయకులు తమ్మిన అశోక్ , పందిరి తారాకేష్, వేణు, గిరి తదితరులు పాల్గొన్నారు.



# దాడి వీధి లో వినాయక మహోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెసి నాగ జగదీష్



అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): శ్రీ సిద్ధి వినాయక సేవా సంఘం దాడి వారి వీధి లో ఆదివారం వినాయక మహోత్సవ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సూరిశెట్టి బల్లమ్మ నాగ జగదీష్ ను శాలువా తో సత్కరించారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని నాగ జగదీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొలిమేర నాయుడు, దూలం ప్రసాద్, సూరిశెట్టి గిరి, మద్దాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్యబాబుకు చోడవరం జర్నలిస్ట్ అసోసియేషన్ సత్కారం

చోడవరం సెప్టెంబర్ 29 (మనం న్యూస్ ):-తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రభుత్వం నియమించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. చోడవరం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు హెచ్ఎంటీవీ వంటాకు జగదీష్ బాబు, ఉపాధ్యక్షులు ఆంధ్రప్రభ ద్వారపరెడ్డి శ్రీనివాసరావు సెక్రెటరీ వరదా శ్రీనివాసరావు సుమన్ టీవీ, ప్రజాశక్తి రిపోర్టర్ వాసు, నాయుడు మనం రిపోర్టర్ వంటాకు గౌతమ్ పాల్గొన్నారు






# కార్మికుల ధర్నా జయప్రదం చేయండి

## సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య

అనంతగిరి సెప్టెంబర్ 29 (మనంన్యూస్) పాడేరు లో జరిగే కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ధర్నా జయప్రదం చేయండి సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య ఆదివారం బొర్ర గుహ గైడ్ సెక్యూరిటీ కార్మికులకు కరపత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం 30వ తేదీన సిఐటియు పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ధర్నా జిల్లా కేంద్రంలో జరుగుతోందని కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం టూరిజం శాఖ లో పని చేస్తున్న మేన్ పవర్ కార్మికులకు కూడా కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో కార్మికులకు అందరికీ ఏకం చేసి వారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టూరిజం యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజు కిల్లో అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# డఫ్ అండ్ డం వ్యక్తులకు ఎంవిఆర్ సాయం

అనకాపల్లి, సెప్టెంబర్ 29 (మనం ప్రతినిధి): ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డఫ్ అండ్ డం సభ్యుల ఆత్మీయ సమావేశం నిమిత్తం కొరకు ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు సహాయం చేశారు. రెండు బస్సులు వారికి కలయిక కోసం అందజేశారు. అనకాపల్లి స్థానిక నరసింహారావుపేట, ఎం వి ఆర్, ఆఫీస్ నందు ఉచిత బస్సులు బయలు దేరాయి. వారు ఎం.వి.ఆర్ ను చూసేందుకు ఆసక్తి చూపారు. డఫ్ అండ్ డం ప్రతినిధులు.ఒక్కొక్కరిని ఎం వి ఆర్ తనయుడు సతీష్ బాబు పరిచయం చేసుకున్నారు.

డఫ్ అండ్ డం సభ్యులు ఎం.వి.ఆర్ తనయుడు సతీష్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు, ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

